# అభివృద్ధిని చూసి ఆదరించండి

● బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

బోథ్, నవంబర్ 18 : తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అభివృద్ధి చేసి చూపించిన బీఆర్ఎస్‌ను ఆదరించాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ కోరారు. శనివారం మండలంలోని కరత్వాడ, మర్లపెల్లి, పట్నాపూర్, కంటెగాం, నక్కలవాడ, నిగిని, బాబెర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాదవ్ అనిల్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో ప్రతి ఇంటికి ఏదో రూపంలో సంక్షేమ కార్యక్రమం అందిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా పింఛన్ల పెంపు, రైతుబంధు పెంపు, సన్నబియ్యం, కల్యాణలక్ష్మి సాయం పెంపు, ప్రతి పేద మహిళకు రూ.3వేల భృతి, కేసీఆర్ బీమా వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే పాత రోజులు వస్తాయన్నారు. వ్యవసాయాన్ని పండగ చేసిన సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలంటే కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలవి అబద్ధపు హామీలు..



నేరడిగొండ: సంతలో వ్యాపారులను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, నవంబర్ 18: కాంగ్రెస్, బీజేపీలు అబద్ధపు హామీలు ఇస్తున్నాయని, గ్యారంటీలు ఇస్తూ మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. శనివారం నేరడిగొండలోని సంతలో ప్రచారం నిర్వహించారు. సంతకు పలు మండలాల్లోని గ్రామాల ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వారి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఏ ఒక్కటి అమలు చేయనోళ్లు ఇక్కడ చేస్తారా..? ఒకసారి ఆలోచించాలన్నారు. మన బతుకులు ఆగం చేసేందుకే వారు వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, సర్పంచ్ పెంట వెంకటరమణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్ సింగ్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, సీనియర్ నాయకులు గాదె శంకర్, చంద్రశేఖర్ యాదవ్ ఉప సర్పంచ్‌లు దేవేందర్ రెడ్డి, ఫయాజ్, ఎంపీటీసీ పండరి నాయకులు గులాబ్ సింగ్, మదన్ సింగ్, నవీన్, చంద్రశేఖర్, సురేందర్, సుజిల్‌కుమార్, భూషణ్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

బజార్‌హత్నూర్, నవంబర్ 18 : మండలంలోని కొల్హారి, జాతర్ల, దేగామ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం బోథ్ సీఐ భీమేశ్, ఎస్ఐ నరేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బోథ్ సీఐ భీమేశ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా జాతర్ల గ్రామంలో గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటే డయల్ 100నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జాతర్ల ఎంపీటీసీ ఈశ్వర్, గ్రామస్తులు నాగోరావ్, ప్రకాశ్, బలిరాం పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం తనిఖీ

బోథ్, నవంబర్ 18 : మండలంలోని కౌఠ (బీ)లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం బోథ్ సీఐ భీమేశ్ సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లోని వసతులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఎల్‌వో శాంతశ్రీ, వీడీసీ చైర్మన్ సురేందర్ ఉన్నారు.

తాంసి(తలమడుగు), నవంబర్ 18 : తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఎస్ఐ ధనశ్రీ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రం గదులు, పరిసరాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. అంతకుముందు గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గతంలో జరిగిన ఎన్నికల స్థితిగతులను తెలుసుకున్నారు. ఓటర్లు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వారి వెంట పోలీస్ అధికారులు, బీఎల్‌వోలు ఉన్నారు.



తాంసి: తలమడుగులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సొనాలలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కారు.. ప్రచార హోరు

● అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం
● ఇంటింటి ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఇచ్చోడ, నవంబర్ 18 : మండల కేంద్రంలోని బర్కత్‌పురా, భాగ్యనగర్ కాలనీల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు కృష్ణకుమార్, పాండు, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ రమేశ్, దయాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీలు వెంకటేశ్, శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సొనాలలో..

సొనాల, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమాలు పేదల ఇళ్లలో వెలుగులు నింపాయని సర్పంచ్ సదానందం అన్నారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సొనాలలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీధర్‌రెడ్డి, సంతోష్, జీవన్, రాజన్న, రమణ, ఇర్ఫాన్ బేగ్, మహ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీల ప్రగతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

భీంపూర్, నవంబర్ 18 : ఆదివాసీ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా చేసి పాలనాధికారం ఇచ్చింది సీఎం కేసీఆర్ అని మాజీ ఎంపీ, బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నగేశ్ గుర్తు చేశారు. శనివారం భీంపూర్, వడ్గాం, డబ్బుకుచి, రాజ్‌గడ్, లక్ష్మీపూర్, సెంటర్‌సాంగి, గుంజాల, మర్కాగూడ, బుర్కపల్లి, గొల్లగడ్ గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతికి వన్నె తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దండారీలకు ప్రభుత్వ పరంగా చేయూతనందించిందని వివరించారు. కారుగుర్తుకు ఓటేసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే ప్రజలు మోసపోయినట్లే అవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు కుమ్ర సుధాకర్, తాటిపెల్లి రాజు, వైస్‌ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, సర్పంచ్‌లు మడావి లింబాజీ, బాదర్, చిన్ను, అనిల్, రేష్మా, నాయకులు జి నరేందర్‌యాదవ్, అనిల్, జాదవ్ రవీందర్, కుడిమెత సంతోష్, షేక్ అఫ్రోజ్, నితిన్, అమృత్, ధరమ్ సింగ్, రాథోడ్ ఉత్తమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

తాంసి, నవంబర్ 18 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు.మండలంలోని కప్పర్ల గ్రామంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, సదానందం, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, కాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నారాయణ, నాగిరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తలమడుగులో..

తాంసి(తలమడుగు), నవంబర్ 18 : తలమడుగులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిరాంరెడ్డి, మేకల రవికాంత్ యాదవ్, రవీందర్, నేతుల గంగన్న, సత్యపాల్, సునీతారెడ్డి, నిఖిల్ రెడ్డి, శ్రీకాంత్, నారాయణ పాల్గొన్నారు.

# ఆదివాసీ ముద్దు బిడ్డ కోవలక్ష్మిని ఆశీర్వదించండి

నార్నూర్, నవంబర్ 18 : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఆదివాసీ ముద్దుబిడ్డ కోవలక్ష్మిని ఆశీర్వదించాలని జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శనివారం గాదిగూడ మండలం ఖడోడి, మేడిగూడతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మాటలతో నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కష్టాలు తప్పవని..ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. 2014లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గాదిగూడ, నార్నూర్ మండలాలకు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి సమస్యను ముందుడి పరిష్కరిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సుకోల సరస్వతి, ఎంపీపీ ఆడా చంద్రకళరాజేశ్వర్, వైస్‌ఎంపీపీ మర్సువనే యోగేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూసం బాదిరావ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్, సర్పంచ్ మడావి జలంషావ్, నాయకులు ప్రభాకర్, వెంకట్‌ముండే, జ్ఞానోబాపుష్కర్, కాంబ్లే ఉదయ్, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ఖడోడిలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

### ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలి

నార్నూర్, నవంబర్ 18 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకుడు జాదవ్ ప్రకాశ్ అన్నారు. శనివారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేంద్రే మహదావ్, మెస్రం రాము, హన్మంతు, లచ్చు పాల్గొన్నారు.

నార్నూర్, నవంబర్ 18 : నార్నూర్ మండలంలోని గుండాల, మహాగావ్, ఎస్సీగూడ, గోండుగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీపీసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, ఎంపీటీసీ కే పరమేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, మాజీ కోఆప్షన్ సభ్యుడు ముంతాజ్, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, మెస్రం మానిక్‌రావ్, సర్పంచ్ మధుకర్, కైలేశ్వరీసాగర్, జాదవ్ దిలీప్, శ్రీరామ్, రాము, రాథోడ్ సుభాష్, మాసూద్ పాల్గొన్నారు.



తాడిహత్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు